# జోరుగా..బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం



పూర్తి స్థాయిలో శాంతి భద్రతలను నెలకొల్పిన బీఆర్ఎస్ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్. ఆనంద్‌కుమార్ అన్నారు. గురువారం డోర్ టు డోర్ క్యాంపెయినింగ్ నిర్వహించారు. సీనియర్ నాయకులు సి.సంజయ్, పార్టీ కో– ఆర్డినేటర్ ప్రదీప్‌అగర్వాల్ పాల్గొన్నారు. **- సుల్తాన్‌బజార్, నవంబర్ 23**



బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని కార్వాన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్రకృష్ణ అన్నారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మంతటి నర్సింహులు, సి. బాబు, నరహరిచారి, నర్మద పాల్గొన్నారు. **- జియాగూడ, నవంబర్ 23**




నాంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్‌కుమార్ గౌడ్ మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్ డివిజన్లలో ఆనంద్‌కుమార్ గౌడ్ ప్రచారం నిర్వహించారు. డివిజన్ల అధ్యక్షులు మెట్టు నట్‌రాజ్, చెన్నబత్ని లక్ష్మీనారాయణ, నాయకులు యేర్ల రాజేశ్, మహేశ్, మహేందర్ పాల్గొన్నారు.

**- మెహిదీపట్నం, నవంబర్ 23**



గడపగడపకు కారు జోరు సాగుతున్నది. బస్తీవాసులు బ్రహ్మరథం పడుతున్నారని చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డి అన్నారు. గురువారం జంగమ్మెట్ బస్తీలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో జంగమ్మెట్ డివిజన్ గులాబీ శ్రేణులు స్వరూప రాంసింగ్, సభావత్ గిరిధర్ నాయక్ పాల్గొన్నారు. **- చాంద్రాయణగుట్ట, నవంబర్ 23**



విజయనగర్ కాలనీలో దోశవేసి కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థిస్తున్న నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్‌కుమార్ గౌడ్



### సైనికుల్లాగా పనిచేయాలి

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బీఆర్ఎస్ గెలుపునకు సైనికుల్లాగా కృషి చేయాలని కార్వాన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ అన్నారు. గురువారం లంగర్‌హౌస్‌లో ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని పార్టీ డివిజన్ అధ్యక్షుడు చంద్రకాంత్, కార్యదర్శి కృష్ణదాస్‌తో కలిసి ప్రారంభించారు. **- మెహిదీపట్నం, నవంబర్ 23**




యాకుత్‌పుర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి వినూత్నంగా ప్రచారం చేపట్టారు. గౌలిపుర డివిజన్ ప్రచారం చేస్తున్న సందర్భంగా కొత్తగా పెండ్లి అయిన జంట దగ్గరకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించడం పలువురిని ఆకట్టుకున్నది. ప్రచారంలో గౌలిపుర డివిజన్ అధ్యక్షుడు సీఎం ప్రవీణ్‌రాజు, ప్రధాన కార్యదర్శి దేవేందర్, మాజీ అధ్యక్షుడు తిరుపతి శివకుమార్, బొడ్డు సాయిబాబా, నర్సింహాగౌడ్, తల్లోజు సంతోష్‌చారి, ఆనంద్ మోహన్, శారద, శైలజ గౌడ్, తరంగిణి, అనిత రెడ్డి, మహేందర్, కృష్ణ, మురళి పాల్గొన్నారు.**- చాంద్రాయణగుట్ట, నవంబర్ 23**

# పాతనగరంలో సమస్యలు పరిష్కరిస్తాం



నాంపల్లి నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించి అభివృద్ధిని అందిస్తామని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గురువారం మల్లేపల్లి డివిజన్‌లో నాంపల్లి ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి మాజిద్ హుస్సేన్‌తో కలిసి అసదుద్దీన్ ఒవైసీ ముమ్మర ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు జాఫర్‌ఖాన్, డాక్టర్ షేక్ ఖాసీం, సయ్యద్ ముస్తాక్, తబ్రేజ్, ఎండీ.మూసా పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, నవంబర్ 23**



టోలిచౌకి డివిజన్ ఎండీ లైన్స్, అక్బర్‌పుర ల్లో కార్వాన్ ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కౌసర్ మొహినుద్దీన్ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్, నాయకులు వజీ ఉజ్జమాసిద్ధిఖీ, మహ్మద్ హరూన్ ఫర్హాన్ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, నవంబర్ 23**




కార్వాన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా మారుతి నగర్, ఓం నగర్, సర్దార్ నగర్ కాలనీలు, బస్తీల్లో ప్రజలను కలిసి ఓట్లను అభ్యర్థించిన కార్వాన్ ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కౌసర్ మొహినుద్దీన్

**- కార్వాన్, నవంబర్ 23**

## బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయనున్న సిట్

నాంపల్లి కోర్టులు, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ) : టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో 16వ నిందితుడు సాన ప్రశాంత్ అలియాన్ ప్రశాంత్ రెడ్డి తరపున మూడో బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయనున్నామని సిట్ పీపీ క్రిష్ణయ్య 12వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టుకు వివరించారు. పాస్‌పోర్టును సిట్ అధికారులు జప్తు చేశారని, దేశాన్ని విడిచి వెళ్లే అవకాశమేలేదని నిందితుడి తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇప్పటివరకు సిట్ అధికారులు అదనపు విచారణ చేపట్టలేదని, దాఖలు చేసిన రెండు కౌంటర్లు ఒకేలా ఉన్నాయన్నారు. ప్రస్తుతం కౌంటర్ దాఖలు చేయాల్సిన అవసరం లేదన్నారు. 38వ నిందితుడి వరకు సిట్ చార్జిషీట్ దాఖలు చేసిందన్నారు. తన కూతురి ఆరోగ్య పరిస్థితిని పరిగణలోకి తీసుకుని షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయాలని కోరారు. కౌంటర్ దాఖలు చేసిన అనంతరం వాదనలు వినిపిస్తామని పీపీ కోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు శుక్రవారానికి వాయిదా వేస్తూ మెజిస్ట్రేట్ జి.ఈశ్వరయ్య ఆదేశాలు జారీ చేశారు. పాస్ పోర్టును కోర్టుకు సమర్పించలేదని మెజిస్ట్రేట్ అన్నారు. నిందితుడి తరపున తెలంగాణ హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను సైతం దాఖలు చేశారు. వాదనల కోసం హైకోర్టు 27కు వాయిదా వేసింది.

## హత్యాయత్నం కేసులో మూడేండ్లు జైలు

నాంపల్లి కోర్టులు, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ) : పంజాగుట్ట పీఎస్ పరిధిలో జరిగిన హత్యాయత్నం కేసులో నిందితుడు యలమంచలి సత్యానంద్ అలియాస్ సత్య పై నేరం రుజువుకావడంతో మూడేండ్ల జైలుశిక్ష విధిస్తూ 1వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి డి.రమాకాంత్ గురువారం తీర్పు వెల్లడించారు. శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా చెల్లించని పక్షంలో నెలరోజుల పాటు అదనంగా శిక్ష అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.ముకుంద్‌రెడ్డి ఆధ్వర్యంలో సాక్షుల విచారణ చేపట్టిన జిల్లా కోర్టు నిందితుడిపై నేరం రుజువుకావడంతో కోర్టు తీర్పును ప్రకటించింది. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ బి.దుర్గారావు కేసు నమోదు చేసి సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేశారు. అనంతరం ఎస్సై జి.ప్రవీణ్‌కుమార్ చార్జిషీట్ పూర్తి చేసి కోర్టుకు సమర్పించారు. ఏడాదిపాటు విచారణ చేపట్టిన కోర్టు సాక్షులు తెలిపిన సాక్షం ఆధారంగా నిందితుడిపై శిక్షను ఖరారు చేసింది.

## భారీగా బంగారు ఆభరణాల పట్టివేత

చార్మినార్,నవంబర్ 23 : ఎన్నికల నేపథ్యంలో చార్మినార్ ఏసీపీ రుద్రభాస్కర్ ఆధ్వర్యంలో చేపట్టిన సోదాల్లో భాగంగా భారీగా బంగారు ఆభరణాలను తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. ఇరానీగల్లీ ప్రాంతానికి చెందిన నాసీఖాన్ బంగారు ఆభరణాలను తయారు చేస్తుంటారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన మైతుల్, ఫిరోజ్ అలీ పని చేస్తుంటారు. గురువారం మధ్యాహ్నం మైతుల్, ఫిరోజ్ ద్వి చక్రవాహనంపై ఇరానీ గల్లీ నుంచి చేలాపురకు వస్తున్నారు. పోలీసులు సోదాలు నిర్వహిస్తున్న క్రమంలో వారివద్ద 79 తులాల బంగారు ఆభరణాలను గుర్తించారు. సరైన సమధానాలు చెప్పక పోవడంతో వాటిని స్వాధీనం చేసుకుని ఐటీ అధికారులకు అప్పగించారు.

**మరో ఘటనలో..** ఘాన్సీబజార్ ప్రాంతానికి చెందిన సోమనాథ్ సర్దార్ 10 తులాల బంగారు ఆభరణాలను తరలిస్తూ పోలీసులకు చిక్కారు. సరైన సబాధాలు చెప్పక పోవడంతో మొత్తం 89 ఐటీ అధికారులకు అప్పగిస్తున్నామని ఏసీపీ రుద్రభాస్కర్ తెలిపారు. సమావేశంలో చార్మినార్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, అదనపు ఇన్‌స్పెక్టర్ బాలస్వామి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.